శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న గవర్నర్

విశాలాంధ్ర- తిరుపతి : శనివారం ఉదయం తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహం నుండి కుటుంబ సమేతంగా బయలుదేరి శ్రీవారి ఆలయం చేరుకున్న గౌ. ఆం.ప్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ గారికి టీటీడీ ఈవో ఎ.వి ధర్మారెడ్డి స్వాగతం పలకగా ముందుగా గవర్నర్ గారు వరాహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీవారి ఆలయం చేరుకున్న వీరికి వేదపండితులు ఇస్తేకఫాల్ స్వాగతం పలకగా ముందుగా ధ్వజస్తంభం వద్ద మొక్కులు తీర్చుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపం వద్ద వేద పండితులు వేద మంత్రాలతో గవర్నర్ వారికి ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో గవర్నర్ గారికి వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పటాన్ని అందచేశారు. అనంతరం గవర్నర్ గారు రేణిగుంట విమానాశ్రయం కు బయలుదేరి తిరుగు ప్రయాణమయ్యారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట గవర్నర్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, టీటీడీ సివిఎస్ఓ నరసింహ కిషోర్ తదితరులు ఉన్నారు.

భారత న్యాయవాదుల సంఘం 5వ చిత్తూరు జిల్లా మహాసభలు

విశాలాంధ్ర - తిరుపతి : భారత న్యాయవాదుల సంఘం 5వ చిత్తూరు జిల్లా మహాసభలు స్థానిక . అంబేడ్కర్ లా కాలేజ్ నందు జిల్లా అధ్యక్షులు .రాజ మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. షణ్ముగం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం. జరిగింది. ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయధికారులు జస్టిస్. శ్రీనివాస రెడ్డి , జస్టిస్ రవి చీమలపాటి అతిధులుగా చిత్తూరు జిల్లా జడ్జి శ్రీ.భీమారావు, 3వ అదనపు జిల్లా జడ్జి వై. వీరరాజు జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏ. పి బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యులు శ్రీ వెంకటకుమార్ గారు హాజరయ్యారు. ఈ.సమావేశంలో జస్టిస్ . శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చరిత్రాత్మక కేశవానంద భారతి కేసు తీర్పు వెలువడి 50 సం. పూర్తి అయిన సందర్భాన్ని గుర్తు చేస్తూ కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ"గా ప్రసిద్ధి గాంచిన ఈ కేసులో రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను, మౌలిక స్వరూపాన్ని మార్చలేమని, రాజ్యంగ సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందిగానీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం మాత్రం లేదని, రాజ్యాంగం ఆత్మను మార్చే వీలులేదు అని దేశ అత్యున్నత న్యాయస్థానం వాటి రక్షణ బాధ్యతను నిర్వర్తిస్తుందని సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చిందని తెలియచేశారు.అనంతరం జస్టిస్ రవి చీమలపాటి గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమని, సమాజంలో న్యాయ నిర్వ హణ యంత్రాంగంలో న్యాయవాది పాత్ర అతి ముఖ్యమైనదని, న్యాయవాదిగా ఉండటం కేవలం వృత్తి కాదని, అది ప్రజావిశ్వాసమని, మరియు మనలో ప్రతి ఒక్కరికీ మన కమ్యూని టీలకు తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత ఉందని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో 4వ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ , 2వ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్, జిల్లా రిటైర్డ్ మేజిస్ట్రేట్ గుర్రాప్ప నాయుడు, బార్ కౌన్సిల్ ఉపాధ్యాక్యులు గోపిచండ్, మల్లీశ్వరిదేవి, జిల్లా కమిటీ సభ్యులు శేఖర్‌రెడ్డి,మునిరెడ్డి ఉషాకిరణ్, పద్మజా, నీలిమా రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర -వెంకటగిరి: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతంగా ఈరోజు ముగింపులి సందర్భంగా వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న... ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పోర్ట్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పినట్లుగా ఈ రోజు జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే తుది ఫలితాలను మీ ముందు ప్రకటిస్తున్నాము. సర్వే ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ఈ కార్యక్రమంలో 1.45 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయి. జగనన్న ప్రభుత్వానికి మద్ద తుగా 1.1 కోట్లకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని ప్రకటించడానికి మేము గర్విస్తున్నాము!జగనే మా భవిష్యత్తు కార్యక్రమం వల్ల ప్రతి నాయకులు ప్రజల వద్దకు వెల్లి జగనన్న యొక్క పాలన ఏ విధముగా ఉంది జగనన్న పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడిందని వివరించినారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెప్టిక్ నుండి ఎరువు తయారీ ప్రాజెక్టు ప్రారంభం

విశాలాంధ్ర -వెంకటగిరి: స్టేట్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి ఆదేశాలతో వెంకటగిరి మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ దగ్గర ప్రతిష్టాత్మకమైన సెప్టిక్ నుండి ఎరువు తయారు ప్రాజక్ట్) ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసిన మునిసివల్ కౌన్సిలర్లు మరియు మునిసిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ గుమ్మళ్లపు ఢిల్లీబాబు వైస్ చైర్మన్ చాతరాశి బాలయ్య 4 వ. వార్డు కౌన్సిలర్.నారాయణ 1 వ.వార్డు కౌన్సిలర్ సుబ్బారావు పార్టీ నాయకుడు చింతపట్ల మురళి మునిసిపల్ కమిషనర్ వెంకటరమనయ్య శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు మరియు 14 సచివాలయాల శానిటరీ సెక్రటరీ లు సిబ్బంది పాల్గొన్నారు.

గత 15 రోజులుగా తాగునీరు వృధా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి డి.మహేష్ కార్వేటి నగర్ రోడ్డు నందువృధాగాపోతున్న రోడ్డుపైన నీరును పర్యవేక్షి స్తున్నారు కార్వేటి నగర్ రోడ్డు నందు బెస్త వీధిసర్కిల్ దగ్గర త్రాగునీరు పైప్ లైన్ డామేజ్ గత రెండు నెలలుగా మెయిన్ రోడ్ నందు ప్రవహిస్తున్న పట్టించుకునే మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరి స్తున్నారు ఈ పైప్ లైన్ నీరు ఆరెటమ్మ గుడి ట్యాంకు దగ్గర నుండి నీరు సరఫరా అందుతుంది ఈ వేసవికాలంలో వృధా అవుతున్న నీరును పొదుపు చేయకపోతే రాబోయే రోజుల్లో త్రాగునీరుకి ఇబ్బంది ఏర్పడుతుంది కావున వృధా అవుతున్న నీరును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరుచున్నాము లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని తెలిపారు.

చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పెళ్లకూరు : కొత్తూరు పార్టీ కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ మరియు సూళ్లూరుపేట టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. మే నెల నాలుగో తేదీ ఇదేమి కర్మ మన రాష్ట్రానికి సూళ్లూరుపేట నియోజకవర్గ నాయుడుపేట పట్టణానికి విచ్చేసిన అన్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి పర్యటన విజయవంతం చేయాలని అందుకు అందరు సమిష్టిగా కలిసి పని చేయాలని తెలియజేశారు. కలిసికట్టుగా పనిచేయటమే ముఖ్య ఉద్దేశమని కష్టపడి పనిచేసిన వారికి ఫలితం ఉంటుందని నెలవల సుబ్రహ్మణ్యం తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దేవేంద్ర నాగేందర్ రెడ్డి, పేరం రమేష్ నాయుడు, దామోదర ప్రసాద్ నాయుడు,వట్టికుండల శేఖర్ నాయుడు, హరి నాయుడు, మోహన్ నాయుడు, కె.వి నాయుడు, కాటూరు గోపాల్ రెడ్డి, అక్కరపల్లి గోపాల్ రెడ్డి, పునబాక పోలయ్య, వెంకట చలపతి, ఏడుకొండలు, పరుశురాం, అరురు సుబ్రహ్మణ్యం, యుగంధర్, కల్వకోలు మునేష్, కల్వకూర్ సురేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - గంగవరం:పలమనేరు డీ ఎస్ పీ .సుధాకర్ రెడ్డి గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ .అశోక్ కుమార్ సూచనల మేరకు, గంగవరం సబ్ ఇన్స్పెక్టర్ మండలం, మార్జే పల్లి క్రాసు రోడ్ సమీపాన.రామంజులు, 33 మార్జే పల్లి,గ్రామానికి చెందిన అతనిని అరెస్ట్ చేసి అతని నుండి 440 టెట్ రా పాకెట్లు మొత్తం మద్యం విలువ రూ. 16,862.40/- ను స్వాదీన పరుచుకొని రిమాండ్కు తరలిచ్చినట్లు ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు.

అన్ని సౌకర్యాలతో పండుగ వాతావరణంలో

ప్రభుత్వ బడులు ప్రారంభించాలి

బడిమానేసిన పిల్లలను గుర్తించి విద్య లేదా ఉపాధి శిక్షణకు అవకాశం కల్పించాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : రానున్న విద్యా సంవత్సరం ప్రభుత్వ బడులలో పూర్తి సౌకర్యాలు కల్పించి, జగనన్న విద్యాకానుక అందించి జూన్ 12 న పండుగ వాతావరణంలో ప్రారంభానికి సిద్ధంగా వుండాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు రానున్న విద్యాసంవత్సరంలో బడులలో అన్ని వసతులు కలిగివుండాలని, ప్రారంభం రోజే పిల్లలకు విద్యాకానుక అందించేలా చర్యలు చేపట్టాలని ప్రత్యేక సూచనలు ఇచ్చారని అన్నారు. విద్యాకానుక అందిన వెంటనే అందులోని ప్రతి వస్తువు నాణ్యత పరిశీలించాలని, క్వాలిటీ వాల్ ఏర్పాటు చేసి స్థానిక ప్రజలను, ప్రజాప్రతినిధులను స్వయంగా పరిశీలించే విధంగా ఆడిట్ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని సూచించారు. నాణ్యతాలోపం వుంటే మార్పుకు అవకాశం వుందని అన్నారు. విద్యాకానుక కిట్లు త్వరగానే మండల స్టాక్ పాయింట్లకు చేరుతాయని, వాటి నాణ్యత పరిశీలన పూర్తిచేయాలని అన్నారు.గత సంవత్సరం పదవతరగతి పరీక్షలు తప్పిన విద్యార్థులు 637 మంది వున్నారని వారిని తప్పనిసరి గుర్తించి టీచర్లకు సబ్జెక్ట్ భోదనకు అనుసంధానం చేయాలని, సమ్మతి చూపని వారిని ఖాళీగా ఉంచరాదని యవ వయస్సు వారిదని, తప్పనిసరి స్కిల్ డెవెలప్ మెంట్ ద్వారా నచ్చిన రంగంలో సాంకేతిక శిక్షణ ఇప్పించాలని, శిక్షణ పూర్తిగా ఉచితమని , ఉపాది కల్పించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలు తెరవడానికి మనకు దాదాపు 40 రోజుల సమయం వుందని నాడు - నేడు పనులు పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి , పర్నిచర్ రిపేర్లు కిచెన్ షెడ్ల నిర్మాణాలు, పెయింటింగ్ వంటివి పూర్తికావాలని , వాచ్ మాన్ నియామకం పేరెంట్స్ కమిటీ సమావేశంలలో పూర్తికావాలని అన్నారు. వసతుల కల్పనలో ఎం.ఇ.ఓ .లు సచివాలయ మహిళా పోలీస్ , ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ , ఎ.ఎన్.ఎం. లతో సమన్వయం పనులు పూర్తి చేయాలని అన్నారు. రానున్న విద్యాసంవత్సరం నుండి డిజిటల్ ఫ్లాట్ ఫామ్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రతి పాఠశాలలో ఈ సౌకర్యం రానున్నాదని అన్నారు. ఇప్పటికే అందించిన ట్యాబ్ ల వినియోగ సమయం పెరగాలని, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని వాటిలో సాంకేతిక లోపం వస్తే వెంటనే సంబందిత టీచర్ డిజిటల్ అసిస్టెంట్ కు అందజేయాలని, తిరుపతి కేంద్రంగా 4 సర్వీస్ సెంటర్లు వున్నాయని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ , జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీర్ శంకరనారాయణ , గ్రామీణ నీటిపారుదల ఇంజనీర్ విజయకుమార్ , ఇరిగేషన్ అధికారులు , స్కిల్ డెవెలప్ మెంట్ అధికారి శ్యాం మోహన్ , ఎం.ఇ.ఓ.లు , హెచ్ ఎం లు పాల్గొన్నారు.

టీటీడీలో పారిశుధ్య కార్మికుల సమ్మె సుఖాంతం

సులబ్ సంస్థ తొలగింపు - కొత్త కాంట్రాక్టర్ల వద్ద పాత వారికే ఉద్యోగాలు

పిఎఫ్, ఈఎస్ఐ, వారానికో రోజు సెలవు,లడ్డూ, దర్శనం సదుపాయం

- శాసన సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతిలో గత ఐదారు రోజులుగా పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె సుఖాంతమైందని శాసన సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకటించారు.తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో శనివారం రాత్రి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, సులబ్ సంస్థ తరపున టీటీడీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు ముందస్తు నోటీసు ఇవ్వకుండా సమ్మెకు దిగడంతో లక్షలాదిమంది భక్తులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. దీంతో టీటీడీ యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుందన్నారు. సులబ్ సంస్థ కాంట్రాక్టు రద్దు చేసి మొత్తం ఆరు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు పని అప్పగించిందని ఆయన తెలిపారు. గత 15 నుండి 20 ఏళ్లుగా పని చేస్తున్న కార్మికులు నష్ట పోతారనే ఉద్దేశంతో తాను, స్థానిక శాసన సభ్యులు శ్రీ భూమన కరుణాకర రెడ్డి చర్చించుకుని కార్మికులకు న్యాయం జరిగేలా సమస్య పరిష్కరించాలని నిర్ణయించుకున్నామన్నారు. కార్మికుల విజ్ఞప్తి మేరకు తాను వారి ప్రతినిధిగా టీటీడీ ఈవో శ్రీ ధర్మారెడ్డి ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడా నన్నారు. కొత్త కాంట్రాక్టర్లు ఇప్పటి దాకా పని చేసిన పారిశుధ్య కార్మికులనే నియమించుకోవాలని, వారు కాకుండా మిగిలితే మాత్రమే కొత్తవారిని నియమించుకోవాలనే ప్రతిపాదనకు ఈవో అంగీకరించారన్నారు. అలాగే వారికి వారంలో ఒక రోజు సెలవు, పి ఎఫ్, ఈ ఎస్ ఐ చెల్లించి దర్శనం, లడ్డూ సదుపాయాలు కల్పించడానికి కూడా ఈవో పెద్ద మనసుతో అంగీకరించారని శ్రీ భాస్కర్ రెడ్డి వివరించారు. పారిశుధ్య కార్మికులు కూడా భవిష్యత్తులో భక్తులకు ఇబ్బంది కలిగించకుండా పని చేస్తామని హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. పారిశుధ్య కార్మికుల నాయకులు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన శాసన సభ్యులు శ్రీ భూమన కరుణాకర రెడ్డి, శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో భక్తులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించబోమని అన్నారు. అనంతరం శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వినాయక నగర్ గ్రౌండ్ లో నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులకు టీటీడీ యాజమాన్యం అంగీకరించిన సదుపాయాలను వివరించారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - చిల్లకూరు : మండల కేంద్రం చిల్లకూరు లోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం తాహాశీల్దారు అజ్మతుల్లాఖాన్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రజలకు అవసరమైన చట్టాలు గురించి వివరించారు, అవగాహన కల్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో భారత పౌరులు తమను తాము రక్షించుకునేందుకు ఎంతో పటిష్టమైన చట్టాలను రూపొందిం చారని , వాటిని దుర్వినియోగం చేయకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి. గోపాల్, ఎస్బీసిసి బ్యాంకు ఎన్వి రమణయ్య, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పోతుగుంట మల్లిఖార్జునరావు , ఆర్ఐ బుడుగు రమ్య , సీనియర్ విఆర్వో గిద్దలూరు రమణయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు కొట్టు అశోక్ పాల్గొన్నారు.

వేసవికాలంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలం నెలుబల్లి గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉపాధి పనులు జరుగు ప్రదేశం దగ్గర మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలం రెడ్డి శేఖర్ రెడ్డి గారు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భము గా ఎంపీపీ పోలం రెడ్డి శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు అందురు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వేసవి కాలంలో జాగ్రత్తలు పాటించాలి అని తెలియ చేసేరు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ 272 రూపాయలు ఒక్క రోజు కి వచ్చే విధంగా మీరు అందురు పని చేసుకోవాలి అని కులీలు కు తెలియ చేసేరు. ఈ మజ్జిగ కార్యక్రమం మండల ఉపాధి హామీ సిబ్బంది మరియు క్షేత్ర సహాయకులు తిరుపాలు, మేటులు, ఉపాధి హామీ కూలీలు పాలుగున్నారు.

శ్రీరామ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసారు. రేణిగుంట మండలం కరకంబాడీ - తిరుపతి రహదారిలో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ విభాగం సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి ఎస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ మరియు హియరింగ్ సొల్యూషన్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో భాగంగా పెరుమాళపల్లి గ్రామస్థులకు ఉచితంగా రక్తపోటు, షుగర్, గుండె కు సంబంధిత వ్యాధులు మరియు వినికిడి సమస్యలను పరీక్ష చేసి వారికి అవసరమైన మందులను అందచేశారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బండి. శశి ఆనంద్‌రెడ్డి ప్రారంభించి తమ గ్రామంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ మన్నెం.రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి, మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సి పాల్ డా.కె. జయచంద్ర లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, వాలంటీర్స్, కన్వీనర్ డి.పూర్ణచంద్రరెడ్డి , మరియు జాతీయ సేవ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ యెస్.చక్రి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వటువులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలో గల శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చల్లా వెంకట రమణయ్య, పార్వతమ్మ , ప్రవాస భారతీయులు రమేష్, ప్రఫుల్ల దంపతుల ఆర్థిక సౌజన్యంతో ఆదిశంకరుల జయంతి సందర్భంగా ఉపనయనం చేసుకున్న వటువులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి చేతుల మీదుగా 10 వేల రూపాయల సాయం చేశారు. బ్రాహ్మణ కుటుంబాలకు మేలు చేసే కార్యక్రమాలను చేస్తున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ప్రతినిధులను, దాతలను ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ ఉపనయనం చేసుకున్నందువలన వటువులు బ్రాహ్మణ్యాన్ని పొంది ,సంధ్యావందనం చేసుకోవ దానికి అర్హతను సాధించి అనునిత్యం సంధ్యావందనం చేయడం వలన లోకా నికి మేలు కలుగుతుందని, అటువంటి ఉపనయనం చేసుకున్న వటువులకు దాతల సౌజన్యంతో ఆర్థిక సాయం, వస్త్రములు, వ్యాసపీఠం, సంధ్యావందనం పుస్తకములు అందించడం జరిగిందన్నారు. వేద పాఠశాలలో వేదాధ్య యనం చేస్తున్న విద్యార్థులచే వటువులు అరసి సాత్విక్, అనంజన్ శర్మ లకు సంధ్యావందనం విధివిధా నాలను, ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారులు వాకాని కృష్ణ ప్రసాదాచార్యులు, చంద్రమౌళీశ్వర శర్మ, శివకుమార్ శర్మ, శేషాద్రి శర్మ, నరేష్ శర్మ, సుశాంతి, రాజా శర్మ, మీనాక్షి, పవన్ కుమార్ శర్మ , సాయి, శ్రీరామ సేన యువకులు గురుమూర్తి, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ ఇద్దరికి గాయాలు



విశాలాంధ్ర - దొరవారిసత్రం : మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సమీపంలో ఉన్న హుస్సేనమ్మ దర్గా వద్ద ఉన్న జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రెండు బైకులు ఢీ ప్రమాదంలో ఏ కోళ్ళ గ్రామానికి చెందిన మహేష్ నెల్లూరు పల్లి గ్రామానికి చెందిన సిద్ధార్థ అను ఇరువురికి గాయాలయ్యా యి వివరాలు మేరకు హుస్సేన్ అమ్మ దర్గా గంధోత్సవం జరుగుతూ ఉండగా ఆ సమయంలోనే రెండు బైకులు ఎదురు ఎదురుగా రావడంతో అదుపుతప్పి బైకులు ఢీకొన్నాయి వెంటనే అక్కడున్న పోలీసులు స్పందించి గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్ కొరకు నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు సిద్ధార్థ అనే అతనకు తీవ్ర గాయాలు కావడంతో అతని మెరుగైన చికిత్ కొరకు తిరుపతి సిమ్స్ హాస్పిటల్ కి తరలించారు ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

రాజకీయాలపై ఎన్నికల సమయంలో మాట్లాడుతా

- సినీ నటుడు సుమన్

విశాలాంధ్ర- తిరుమల : రాజకీయాలపై ఎన్నికల సమయంలో స్పష్టత ఇస్తానని సినీ నటుడు సుమన్ పేర్కొన్నారు. శనివారం తిరుమల శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. సినిపరిశ్రమలో 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి వారి ఆశీస్సుల కోసం వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం పలు భాషాలలో నటిస్తూ బిజిగా వున్నానని, తెలంగాణ విభజన సమయంలో బిఆర్ఎస్ కి మద్దతు ఇచ్చానన్నారు. తెలంగాణ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే మరో ఐదు సంవత్సరాల పడుతుందని పేర్కొన్నారు.బిసిల సెన్సెక్స్ చేపట్టాలని జగన్ నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం అన్నారు.బిజెపి నుంచి భయటకి వచేశాను..ఇక తిరిగి వెళ్ళే అవకాశం లేదన్నారు.

జగన్ ను మళ్లీ సీఎం చేసుకోవాలి

విశాలాంధ్ర - గూడూరు : అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలలో వైసిపి పార్టీ నిర్వహించిన మెగా పీపుల్ సర్వేలో 75% ప్రజలు జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలియజేశారని సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాలన గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్ర సాద్ అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న ఎమ్మెల్యే నివాసంలో నిర్వహి ంచిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్ సర్వే నిర్వహించామన్నారు. శనివారంతో ఈ సర్వే పూర్తయిందన్నారు. సర్వేలో గూడూరు నియోజకవర్గంలో 100 శాతం మంది ప్రజలు జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలిపార న్నారు. భవిష్యత్తు తరాల బాగు కోసం జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపిం చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యారం మంజుల, బొమ్మిడి శ్రీనివాసులు, రాజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు మోహన్, పఠాన్ అజీజ్ ఖాన్, మన్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - గూడూరు : మే 13వ తేదీన నిర్వహించనున్న నేషనల్ మెగా లోక్ అదాలత్ లో రాజీ కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కారమయ్యేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని గూడూరు ఏడవ అదనపు జిల్లా షమ్మి పర్వీన్ సుల్తానా బేగం ఆదేశించారు. గూడూరు పట్టణంలోని కోర్టులో మే 13వ తేదీ జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ పై డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి, సిఐలు, ఎస్ఐలతో ఏడవ అదనపు జిల్లా పమ్మ పర్వీన్ సుల్తానా బేగం సమావేశం నిర్వహించారు. స్టేషన్ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసు వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జడ్జి సుల్తానా బేగం మాట్లాడుతూ మే 13వ తేదీ జాతీయ మెగా లోక్ దాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న కారణాలతో కేసులు పెట్టుకుని సంవత్సరాల తరబ డి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బును వృధా చేసుకోకుండా లోక్ అదాలత్ లో పరిష్కరిం చుకోవాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

కర్ణాటకలో కాంగ్రెస్ విజయం, బిజెపి పరాభవం తప్పదు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తధ్యమని అదే సమయంలో బిజెపికి ఘోర పరాభవం తప్పదని పిసిసి ఎస్సి విభాగం కో చైర్మన్ గౌడపేరు చిట్టిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటకలోని దేవనహల్లి ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా గౌడపేరు చిట్టిబాబును ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేష్ లిలోతియా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ పిసిసి ఎస్సి విభాగం చైర్మన్ సాకేశంకర్, మాజీ చైర్మన్ కొరివి వినయ్ కుమార్ సహకారంతో కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. బిజెపి ఇటు కర్ణాటకలో అటు కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమాన్ని ముఖ్యంగా దళితులను విస్మరించిందని ఆరోపించారు. కేవలం బడా కార్పొరేటర్లకు అండగా నిలుస్తూ వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు దిగిందని అలాగే నిత్యావసరాలు ధరలను పెంచి వారి జీవితాలతో చెలగాట మాడుతోందని అన్నారు. దీని పర్యవసానంగా కర్ణాటక ఎన్నికల్లో ఓటమిని బిజెపి మూటగట్టు కోనిందని ఆయన తెలిపారు. దేవనహల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను కలుపుకొని కాంగ్రెస్ పతాకం ఎగురవేసేలా పనిచేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

పెరుమాళ్లపల్లె"యువతను వేధిస్తున్న నిరుద్యోగం

పర్మినెంట్ కానీ శ్రీ వారి వాహన బేరర్లు

అన్ని సమస్యలకు పరిష్కారం టిడిపితోనే సాధ్యం

17వ రోజు "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో "పులివర్తి నాని"

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గం,తిరుపతి రూరల్ మండలం, పెరుమాళ్లపల్లిలోజి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమం 17వ రోజు పెరుమాళ్లపల్లిలో కొనసాగుతుంది.టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా ప్రజలు నానికి బ్రహ్మరథం పడుతున్నారు.నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.పెరుమాళ్లపల్లె యువత వేధిస్తున్న నిరుద్యోగం..పెరుమాళ్లపల్లె పంచాయితీలోని యువతీయువకులను నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తోందని పులివర్తి నాని అన్నారు.ప్రతి ఇంట్లో చదువుకున్న యువతీ, యువకులు ఉన్నట్లు గుర్తించామన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వయసు పై బడుతున్నా తల్లిదండ్రుల పై ఆధారపడాల్సిన దుస్థితి కి కారణం ఈ వైసీపీ ప్రభుత్వమే అని మండిపడ్డారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ తీసుకువస్తామని నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఉపాధి అవకాశాలు లేక కొందరు వలస పోతున్నారని పేర్కొన్నారు. పర్మినెంట్ కానీ వాహన బేరర్లు...బరువుతో సంబంధం లేకుండా భక్తితో ఒకే పట్టులో లయబద్ధంగా శ్రీ వారి వాహనాలు మోయడంలో పెరుమాళ్లపల్లి వాహన బేరర్లు సిద్ధ హస్తులు.. వీరంతా టీటీడీ అనుబంధ ఆలయాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్నా పర్మినెంట్ చేయడంలో దేవస్థానం తీవ్ర జాప్యం చేస్తోందని ఆరోపించారు. వాహన బేరర్ల కష్టాలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతాయన్నారు. కుటుంబ సభ్యుడిలా ఆదరించిన జనం...17వ రోజు "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి నాని కి పెరుమాళ్లపల్లిలో విశేష ఆదరణ లభించింది. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. కుటుంబ సభ్యుడిలా ఆదరించి అభిమానం చాటుకున్నారు.

పోటీ పరీక్షల శిక్షణకు ఉత్తమ కోచింగ్ సెంటర్ "విశ్వం"

విశ్వం వేసవి శిక్షణ శిబిర సమాచార పత్రికను ఆవిష్కరించిన ఎం.ఎల్.సి.రామచంద్రరెడ్డి



విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక వరదరాజ నగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు ఈ రోజు విశ్వం వేసవి శిక్షణ శిబిర సమాచార పత్రికను ఉపాధ్యాయ ఎంఎల్ సి, అప్పుస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వీ. రామచంద్ర రెడ్డి,విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎస్.విశ్వ నాథ్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ ఎస్.విశ్వ చందన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.ఈ సందర్భంగా ఎంఎల్ సి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకులు సాధిస్తున్న విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథ రెడ్డి అభినందించారు,విశ్వం విద్యాసంస్థల్లో విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలైన సైనిక్,మిలిటరీ స్కూల్, నవోదయ,పాలిటెక్నిక్ పోటీ పరీక్షలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధిస్తూ నిష్ణాతులుగా తీర్చిదిద్దుతూ ఎందరో విద్యార్థుల వారి తల్లిదండ్రులకు మన్ననలు పొందుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు. విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులు వృథా కాకుండా పిల్లల భవిష్యత్ దృష్ట్యా మాథ్స్, రీజనింగ్,సైన్స్, ఇంగ్లీష్ గ్రామర్ తదితర అంశాలపై పట్టు సాధించ దానికి ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, జాతీయ స్థాయిలో నిర్వహింపబడిన పోటీ పరీక్షలకు గత 33 సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాది ,స్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు రాజ గోపాల్ రెడ్డి,హర నాథ్ శర్మ,శేషరెడ్డి, ఓబుల వెంకట్రామన రెడ్డి,భాస్కర్ రాజు, ఓం ప్రకాష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు .వేసవి శిక్షణ తరగతులకు సంబంధించి మరింత సమాచారం కొరకు 9399976999 / 8688888802 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులనుత్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారుల ను ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరం లో హెచ్ ఎన్ ఎస్ ఎస్ కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను వేగవంతం చేయాలని,పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కెపాసిటీపెంచేందుకు తీసుకుంటున్న చర్యలపై చర్చించి మరియు ఈ కెనాల్ పనులుపూర్తికావడం ద్వారా ప్రజలకు తాగునీరు,రైతులకు సాగునీరుఅందించేం దుకు అవకాశం కలదన్నారు.పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కెపాసిటీని 380 క్యూసెక్కుల నుండి 1180 క్యూసెక్కుల కెపా సిటీ పెంచేందుకు అవసరమైన భూసే కరణప్రక్రియమరియు డిజైన్ లను సిద్ధం చేస్తున్నామని, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు 70 శాతం పూర్తి కాబడ్డాయని రెండు నెలల్లో పూర్తి చేస్తామని హెచ్ ఎన్ ఎస్ ఎస్ సి రాజ గోపాల్ కలెక్టర్ కి వివరించారు.దీనితోపాటు జిల్లా లో ఇరిగేషన్ ప్రాజెక్టులైన ఆవులపల్లి, నేతి గుంటపల్లి రిజర్వాయర్ల నిర్మా ణానికి తీసుకుంటు న్న చర్యలపై ఎస్ ఈ ఇరిగేషన్ విజయ్ కుమార్ రెడ్డి కలెక్టర్ కు వివరించారు.ఈ సమీక్షలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ భాస్కర్, ఇరిగేషన్ డి ఈ ప్రసన్నకుమారి, సంబంధిత అధి కారులుపాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలే మళ్ళీ సీఎంను చేస్తారు : డిప్యూటీ సిఎం

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి పట్టంకట్టి జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ సీఎంగా ప్రజలు ఎన్నుకొంటారని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గంగాధరనెల్లూరు మండలం ఎల్లాపల్లి, ఎల్లాపల్లె దళితవాడలో ఇంటింటికి వెళ్ళి నేతలు, అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల్లో ఒకరిద్దరికి వైసీపీ ప్రభుత్వం తరఫున అందించే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరాయని చెప్పారు. మాజీ సీఎం రామారావు టీడీపీ పార్టీ పెడితే ఆయనకు వెన్ను పోటు పొడిచిన ఘనత చంద్రబాబు నాయుడు కే చెల్లిందని తెలిపారు. ఎల్లాపల్లె దళితవాడలో అంగన్వాడీ కేంద్రం ఓ ఇంటిలో కొనసాగడాని చూసి, వెంటనే కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత, మండల ఆర్బీకే యూనియన్ చైర్మన్ బలరామ్ రెడ్డి, ఎల్లాపల్లె సర్పంచ్ జాయ్ ఎలిజబెత్ ఏసురత్నం, ఎంపీడీవో శ్రీదేవి, తహసిల్దార్ ఇన్బనాథన్, ఎంపీటీసీ లారెన్స్, నేతలు కుప్పానాయుడు, రఘు నాయుడు,శంకర్ మొదలి, ప్రభాకర్, పూర్ణచంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

లోకోస్‌పై అవగాహన అవసరం

- చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక ఆర్థిక లావాదేవీలతో పాటు సమగ్ర వివరాలను క్రోడీకరించే విధంగా రూపొందించిన లోకోస్ యాప్ సేవలను విస్తృతం చేయాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. శనివారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశంలో జిల్లాలో మూడవ విడత తొమ్మిది మండలాలకు చెందిన ఏపీఎంలు ,సీసీలకు లోకోస్ యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ యాప్ అంకురార్పణ చిత్తూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ ఊపొందుకున్న తరుణంలో విధిగా స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాల కోసం ఈ యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఏపీఎంలు సీసీలు దీనిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అందుకోసమే ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు . దీనివల్ల పేపర్ లెస్ తరహాలో స్వయంసహాయక సంఘాల సమగ్ర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చన్నారు. సంఘాల పుట్టుపూర్వోత్తరాలు, ఆర్థిక లావాదేవీలు, డి ఆర్ డి ఏ ద్వారా సంఘాలకు ఇచ్చిన అన్ని రకాల రుణాలు, వాటిని సంఘ సభ్యులు ఎలా సద్వినియోగం చేసుకున్నారు, సంఘాల బ్యాంకు ఆర్థిక లావాదేవీలు, రుణాల రికవరీ, ఆర్థిక కార్యక్రమాలు, సంఘాలకు పలు పథకాల ద్వారా అందుతున్న లబ్ధి, సంఘాల జీవనోపాదులు, సంఘ సభ్యులరికార్డులు, పుస్తకాల నిర్వహణ తో పాటు అన్ని సమగ్ర వివరాలను ఈ యాప్ లో నిక్షిప్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనివల్ల జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల సమగ్ర వివరాలను సులభతరంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. కావున ఏపీఎంలు సీసీలు ఈ యాప్ వినియోగం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ యాప్ వల్ల భవిష్యత్తులో సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా కొనసాగే అవకాశం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఏపీఎంలు సీసీలు ఈ యాప్ పై మండల గ్రామస్థాయిలో సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. అయితే ఏపీఎంలు సీసీలు దీనిపై పూర్తి అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. ఇక్కడ శిక్షణ పొందిన ఏపీఎం సీసీ లు తదుపరి గ్రామా స్థాయి సంఘమిత్రలకు పై అంశాలమీద సమగ్ర శిక్షణ కల్పించి భవిష్యత్తులో మంచి ప్రయోజనాలకు నాందిగా మారుతున్న లోకోస్ విధానం పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర సమాచారాన్ని ఇందులో క్రోడీకరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ శిక్షణ తరగతులను ఏపీఎంలు,సీసీలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇందులో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని తెలిపారు .జిల్లాలో మిగతా మండలాలకు సంబంధించి ఏపీఎంలు సీసీలకు దశలవారిగా దీనిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, ట్రైనర్ శంకర్ తొమ్మిది మండలాలకు చెందిన ఏపిఎంలు సీసీలు పాల్గొన్నారు.

జగన్ అంటే మా నమ్మకం... జగన్ అంటే మా ధైర్యం

విశాలాంధ్ర -కార్వేటినగరం: దేశంలో ఒక్కడ ఏ ముఖ్యమంత్రి చేపట్టిని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న జగన్ అంటే మా నమ్మకం.. జగన్ అంటే మా ధైర్యం అంటూ గ్రామాల్లో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకొస్తున్నారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం రాత్రి 7.30 గంటలకు మండల పరిధిలోని ఎంఎం విసలాంలో ఉప ముఖ్య మంత్రి కుమార్తె కృప్పా లక్ష్మి జగనన్నే మా భవిష్యత్తు, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి. ప్రజల అనుమతితో వారి ఇళ్లకు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ స్టికర్లను అంటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ కుళ్ళ కుతంత్రాలతో ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేసి ఓట్లు దండుకోవడమే ప్రతి పక్షాల పని అనిగుర్తు చేశారు. సీఎం జగన్మోహన్రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రతి సామాజిక వర్గానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఎక్కడ లేని విధంగా జీడీనెల్లూరు నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి జిల్లాకు తలమానికంగా నిలిపిన ఘనత ఉప రాష్ట్ర ముఖ్యమంత్రి నారాయణస్వామికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీని ఆదరించి కళాతూరు నారాయణ స్వామిని గెలిపించి సీఎం వైఎస్ జగన్మోహన్రెడికి నియోజకవర్గం తరపున కానుకగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, మేజర్, ఎంపీటీసీ ధన్రాజ్, పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ, పలువురు పాల్గొన్నారు.

డైట్ సమ్మర్ అథ్లెటిక్స్ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో 1వ తేదీ నుంచి సమ్మర్ అథ్లెటిక్స్, వాలీబాల్ క్రీడలపై వేసవి శిక్షణా తరగతులు ఉంటుందని డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ అన్నారు. శనివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలకు 30 రోజుల పాటు వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో క్రీడా నిపుణులైన లక్ష్మీపతి, విజయకుమార్ చే శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆ శక్తి కలిగిన క్రీడా కారులు, అలాగే గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారికి ఇది చక్కటి అవకాశమన్నారు. క్రీ డా శిక్షణలో గతంలో శిక్షణ పొందిన జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొని మంచి ప్రతిభ చాటుకున్నారని గుర్తు చేశారు. ఇతర వివరాలకు 9966799710, 7799448454 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

అన్నా కాంటీన్ ద్వారా అన్నదానం

విశాలాంధ్ర - గంగవరం: పలమనేరు పట్టణంలో నీవహిస్తున్న అన్నదానం శనివారం సత్యవేడు వారు నిర్వహించడం జరిగింది. మాజీ సమితి అధ్యక్షులు లేట్ శ్రీవాసులు కుటుంబ సభ్యులు 86వ రోజు అన్నదానకార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఐఐటి,జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో అమరావతి అకాడమీ ప్రతిభ



విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఎన్టిఎ శనివారం విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ 2023 ఫలితాలలో తిరుపతిలోని అమరావతి ఐఐటి అకాడమీ (కృష్ణారెడ్డి శ్రీ చైతన్య అకాడమి) లో సి. కులదీప్ రెడ్డి 99.42 శాతం, రంగ చేతన్ రామ్ తిలక్ 99.31 శాతం, పి. వర్షితారెడ్డి 98.94 శాతం, వై. బర్వాజ్ 98.88 శాతం, టి. బాలాజి 98.61 శాతం, ఎ. హరికృష్ణ 98.48 శాతం, పి. యుగంధర్ రెడ్డి 98.44 శాతం, యం. వెంకటలక్ష్మీ 98.12 శాతం,వి. వష్టి 98.08 పరసె ంటైల్ సాధించారు. జాతీయస్థాయిలో 95 శాతం పైగా 50 మంది విద్యార్థులు వరసెంటైల్ సాధిం చారని చైర్మెన్ తెలిపినారు. 100 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు 90 శాతం సాధించారని చైర్మెన్ బి.వి. కృష్ణారెడ్డి తెలిపినారు. ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంతో ముదావహం అని,ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు,అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థుల తల్లిదండ్రులకుకళాశాలచైర్మెన్‌బి.వి.కృష్ణారెడ్డివిలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేసినారు.

మేడేని ఘనంగా నిర్వహించాలి

- కార్మిక వర్గానికి సిపిఐ, ఏఐటియుసి పిలుపు

విశాలాంధ్ర- చిత్తూరు: మే డేని ఘనంగా నిర్వహించాలని సిపిఐ ఏఐటియుసి నేతలు పిలుపునిచ్చారు.మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా చిత్తూరు ఏఐటీయూసీ ముఖ్యుల సమావేశం చిత్తూరులో జరిగింది ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ కార్మికులకు పండుగ రోజు అయిన మేడే కార్మికుల దినోత్సవన్ని ఘనంగా నిర్వ హించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని కాల రాయడం దుర్మార్గము అన్నారు దీనికి వత్తాసు పలుకుతున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని కార్మిక వర్గం ఎండగట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి నగర కార్యదర్శి ఏ. సత్యమూర్తి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తున్న తమిళనాడు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి అఖిలపక్ష పార్టీలు అడ్డుకుంటుంటే మన రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వత్తాసు పలకడం దుర్మార్గం అన్నారు సమావేశం లో సిపిఐ నాయకులు కే. మణి,వి.సి. గోపినాథ్, ఏఐటియుసి నాయకులు బి. ఆరుముగం రెడ్డి, దాసరి చంద్ర, పి. రఘు లు పాల్గొన్నారు . సోమవారం ఉదయం నుండి మేడే ఉత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు.

జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయండి :పసుపులేటి

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : జనసేన పార్టీ గెలుపుకు ప్రతి జనసేన కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ పిలుపునిచ్చారు. బైరెడ్డి పల్లి మండలం లోని దేవదొడ్డి మరియు ఎం .కొత్తూరు లో జన సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరంజనసేన జిల్లా కార్యదర్శి పసుపులేటి దిలీప్ మరియు మండల అధ్యక్షులు చైతన్య ఆధ్వర్యంలో స్థానిక రాయల్ మహల్ లో పలమనేరు నియోజకవర్గ జనసైనికులు సమావేశంలో మాట్లాడుతూ జిల్లా లో పార్టీ ప్రతి మండలం లో కమిటీ లు వున్నాయని, ఇక బూత్ స్థాయి నుండి కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి మండలం లో ప్రతి గడపకి పార్టీ సిద్ధాంతాలు తీసుకుని వెళ్ళాలని అన్నారు.చిత్తూరు జిల్లాలో గత వారం రోజుల్లో ఆరు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, ఐదు కార్యకర్తల సమావేశం జరిగాయని ప్రతి ఊరు వాడలో జనసేన వైపు ప్రజలు చూస్తున్నారని తెలియజేశారు. అనంతరం వైసిపి పార్టీలో పనిచేస్తున్న కీలక నాయకులు సుమారుగా 50 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది.కార్యక్రమంలో 5 మండల ఇంచార్జీ లు, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన , జిల్లా ఉపాధ్యక్షులు మధు , జి డి నెల్లూరు ఇంచార్జీ యుగంధర్ , ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్ కార్యదర్శులు ఆనంద్, బాటసారి, రామ్మూర్తి, వేణు, మునియప్ప జన సేన నాయకులు అరుణ్, నియోజకవర్గ ఐ టీ కో ఆర్డినేటర్ భారత్ మండల నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

మహిళలకు 25 కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లి జోసెఫ్ కాన్వెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ కల్పించి సీఎం ఎస్ఎస్ఎస్ సహకారంతో జోయాలుకాస్ సంస్థ చిత్తూరు మేనేజర్ దేవదాస్ మహిళలకు 25 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం జోయాలుకాస్ సంస్థ పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహిళలు కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో సీఎం ఎస్ ఎస్ ఎస్ డైరెక్టర్ మనోహర్, షార్జానా, జోసఫ్ కాన్వెంట్ స్కూల్ సిస్టర్ శాలిని, టైలరింగ్ శిక్షకురాలు మనిలినా, ఫాదర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా ఐదో తరగతి వీడ్కోలు సమావేశం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండలంలోని గంగినాయన పల్లి ఎంపీయూపీ స్కూల్ నందు శుక్రవారం ప్రధానోపాధ్యాయులు లావణ్య స్థానిక సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదో తరగతి వీడ్కోలు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఎంపీపీ యం రెడ్డప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పురోహి తులచే ఉదయం సరస్వతి పూజ నిర్వహించి అతి సుందరంగా హెరామం చిత్రపటాన్ని వేసి దానిలో విద్యార్థులచే దీపారాధన చేసి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలు అందించి సరస్వతీ పూజా ద్వారా విద్యార్థులకు సరస్వతి కటాక్షం అందే విధంగా పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు గ్రామస్తులకు విందు భోజనం నిర్వహించి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లావణ్య. నవ్య. తీర్థం ప్రధా న ఉపాధ్యాయులు రెడ్డప్ప. పాఠశాల చైర్మన్.,సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాధా, వీఆర్ఏ పద్మావతి, పంచాయతీ ఆరోగ్య సిబ్బంది వెంగం వారిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశి కుమార్ మరియు గ్రామ వార్డు వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బలిబండి కూడు

విశాలాంధ్ర - కార్వేటినగరం: అమ్మపల్లి పాయకట్టులో కృష్ణాపురం జలాశయం సమీపంలో వెలసి ఉన్న శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరా జుల స్వామి వారి వార్షిక మహా భారత ఉత్సవాల్లో భాగంగా శనివారం బలి బండి కూడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కులున్న భక్తులు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వేపాకులతో అలంకరించిన ఎడ్ల బండ్లతో ఆలయ ప్రాంగణానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో భీముని వేషదారి ఎడ్ల బండిపైకి ఎక్కి బకాసురునికి బండి కూడు తీసుకు వెళ్లే ఘట్టాన్ని భక్తులకు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ క్రమంలో భాగంగా శ్రీద్రౌపదీ అమ్మవారితో పాటు, భీమ, అర్జున, నకుల, సహదేవులు. శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ఆవరణంలో ప్రత్యేక వాయిద్యాల నడుమ ఊరేగించారు. భక్తులు అమ్మవారికి కర్పూర హారుతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ప్రజలు సంక్షేమ పథకాల లబ్ధితో మళ్లీ ముఖ్యమంత్రిని ఆశీర్వదించండి

- సర్పంచ్ పోకల ఉమాదేవి గంగయ్య

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: ప్రజలు సంక్షేమ పథకాలు మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రాబోవు ఎన్నికలలో ఆశీర్వదించాలని పోకల ఉమాదేవి గంగయ్యలు అన్నారు. పులిచెర్ల మండలం దిగవ పోకలవారిపల్లె పంచాయతీలో శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కుల, మాత, భేద వివక్షత లేకుండా అందరికీ అందుతున్నాయని రాబోయే ఎన్నికలలో పటం కట్టి మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. గడపగడపలో సర్పంచ్ కి,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అపూర్వ ఘన స్వాగతం లభించింది. గ్రామాలలో అధికారులు తమ ఇష్టంగా మొబైల్ ఫోన్లకు, ఇళ్లకు స్టిక్కర్లు అతికించుకున్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డి శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : స్థానిక హతిరాంజి కాలనీ బైరాగి పట్టెడలో ఉన్న కృష్ణారెడ్డి శ్రీ చైతన్య పాఠశాల నందు యూకేజీ నుండి ఐదవ తరగతి విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల సీఈవో అలేఖ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూకేజీ పిల్లల్ని ఇలా గ్రాడ్యుయేషన్ డే ద్వారా ప్రోత్సహించడం చాలా మంచి విషయం అన్నారు.అదేవిధంగా చదువు యొక్క ప్రాముఖ్యతను,కాలం యొక్క విలువలను గూర్చి తెలియజేశారు.అధ్యాపకులు పిల్లలతో వ్యవహరించే శైలి ఎంతో బాగుందని వారిని అభినం దిచారు.పేద,మధ్య తరగతి విద్యార్థులకు మంచి చదువు తో కూడిన విద్యను అందించడమే ధ్యేయంగా ఈ పాఠశాల ను ప్రారంభించినట్లు తెలి పారు.విద్యార్థుల కు ఉన్నతమైన విద్య అందించే దిశగా తాము కష్ట పడతామని తెలియజేశారు.ఈ ప్రోగ్రాం కి ఎంతగానో సహకరించిన ప్రతి తరగతి టీచర్ లకు మరియు విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ రకాల పట్టాలు పొందిన విద్యార్థులతో సీఈవో అలేఖ్య,ప్రిన్సిపాల్ నృత్యాలను చూసి అలరింప చేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరూ వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం దిగ్విజయం

- వైకాపా నాయకుల హర్షం

విశాలాంధ్ర - చౌడేపల్లె : పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం దిగ్విజయమైనట్లు వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి వ్యక్తిగత సహాయకులు మునితుకారాం సూచనల మేరకు మా నమ్మకం నువ్వే జగన అన్న,జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం చౌడేపల్లి మండలంలోని 19 పంచాయతీలలో ఏప్రిల్ 7వ తేదీ నుంచి మెగా పీపుల్ సర్వే ను ప్రారంభించడం జరిగిందన్నారు.7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని నుంచి ప్రజలు వారికోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశాలపై ప్రజల అభిప్రాయం సేకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న,సర్పంచులు,ఎంపిటీసీలు,గృహ సారథులు,సచివాల కన్వీనర్లు,నాయకులు, కార్యకర్తలను,అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ,జడ్పిటిసి ఎన్.దామోదర్ రాజు,ఎంపీపీ గాజుల రామ్మూర్తి,సింగల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి ,ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ,మాజీ ఎంపీపీ రెడ్డి ప్రకాష్,సర్పంచుల సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, కో -ఆప్షన్ సభ్యులు సాదిక్ బాషా,సర్పంచులు వరుణ్ భరత్,షంషీర్ బాషా,రవి కుమార్ రెడ్డి,భాగ్యలతమ్మ,ఎంపీటీసీలు శ్రీరాములు,రూప రేఖ మరియు నాయకులు రెడ్డెప్ప రెడ్డి,హనుమంత్ రెడ్డి,రమేష్,రమణ,జీవన్ రెడ్డి,విజయ్,రామ కృష్ణ,కృష్ణారెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ చలపతి నాయుడు,బాబు,శంకర,ద్వారక,వైఎస్ఆర్సిపి అభిమానులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సాహసోపేతం: ఎంపిడిఓ

విశాలాంధ్ర - పలమనేరు : 1998 డియస్సి తాజా ఉపాధ్యాయుల నిరంతర పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకోవడం హర్షనీ యమని ఎంపిడిఓ శివప్రసాద్ అన్నారు.గంగవరం మండలంలో నూత నంగా నియమితులైన 1998 టీచర్ లు ఆత్మీయ సమావేశం ఎంపిడిఓ కార్యాల య మందిరంలో శనివారంజరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ శివప్రసాద్ మాట్లాడుతూ .... దాదాపు 25 సంవత్సరాలనుండి పోరాడి ఉద్యోగాలు సాధించుకోవడం మొదటిసారి మిమ్మల్నే చూస్తున్నానన్నారు. ఈ ప్రభుత్వం లో 1998 వారికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడం మీ అందరి అదృష్టం అన్నారు. ఏంఈఓ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... మీరందరూ ఉపాధ్యాయులుగా విద్యార్థులకు చక్కటి భోధన చేసి మండలానికి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలన్నారు.మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ప్రహ్లాద మాట్లాడుతూ..... ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ మేరకు మీ అందరికీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎన్జిఓ సంఘం అధ్యక్షులు ఆనంద్ బాబు,వైసీపీ ముఖ్య సీనియర్ నాయకులు చలపతి రెడ్డి, చంద్రప్ప,ఏటిగడ్డ శ్రీరాములు రెడ్డిలతో పాటు 1998 మండల ఉపాధ్యాయులు ఏ.ఆర్.కుమార్, రోషన్ అలీ ఖాన్, పట్టాభి, నాగరాజు, రెడ్డి శేఖర్, సూర్య ప్రకాష్,సీనియర్ ఉపాధ్యాయులు రెడ్డెమ్మ, ప్రసన్న కుమార్,ఎంఆర్సి తరపున ప్రకాష్,సిఆర్పి చలపతి తదితరులు పాల్గొన్నారు.

బిస్మిల్లా ఆటోమొబైల్ షాప్‌లో అగ్నిమంటలు

- 20 లక్షల టైర్లు దగ్ధం

విశాలాంధ్ర - పలమనేరు : బిస్మిల్లా ఆటోమొబైల్ షాపులో టైర్లు దగ్ధమైన సంఘటన రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని ఎం బి టి రోడ్డు మర్కస్ కాంప్లెక్స్ గదిలో బిస్మిల్లా ఆటోమొబైల్ షాప్ ఉన్నది. ఇందులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి షాపు షట్టర్ కు వెనక రివర్స్ వేసి కారు షట్టర్‌ను గుద్దడంతో పెట్రోల్ పోసి నిప్పు అంటించారని సమీపంలో ఉన్న కావలాధారుడు షాపు యజమానికి తెలియజేశాడు. వెంటనేఈ సమాచా రాన్ని పోలీసులకు తెలియజేశారు. పోలీసులు చుట్టుప్రక్కల ఉన్న సీసీ కెమెరాలు లో పరిశీలిస్తున్నారు. షాపులో 20 లక్షలు నష్టం జరిగిందని స్థానికులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెూటల్ మేనేజ్మెంట్ తో ఉద్యోగ అవకాశాలు

బ్లూమ్స్ కాలేజీ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ అండ్ సి.టీ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులను అభ్యసించిన వారు దేశ , విదేశాలలో మంచి ఉద్యోగాలను పొందుతున్నారని ఈ అవకాశాన్ని విద్యా ర్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి ప్రెస్ క్లబ్లో శనివారం ఆ మేనేజ్మెంట్ డైరెక్టర్ గిరిబాబు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడు తూ 1994లో బ్లూమ్స్ కాలేజీ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ స్థాపించారన్నారు. వేలాది మంది స్టూడెంట్స్ వివిధ దేశాలలో పలు హెూదాలలో జాబ్స్ చేస్తూ జీవిస్తున్నారన్నారు. 2023బి 24 సంవత్సరానికి గాను టెన్త్ , ఇంటర్ పాస్ అయిన వారు తమ హెూటల్ మేనేజ్మెంట్లో త్రీ ఇయర్స్ డిగ్రీ కోర్సు చేయవచ్చునున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మరియు జే ,ఎన్ , టీ. ఈ అనుబంధాలతో నడుస్తున్న బ్లూమ్స్ కాలేజీలో చేరి చదువుతోపాటు ఉద్యోగం పొందవచ్చునని పిలుపునిచ్చారు. ఇతర వివరాలకు 7337228820 , 9966742488 సెల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

గంజాయి కేసులో ఒకరు అరెస్టు

విశాలాంధ్ర - పలమనేరు : గంజాయి కేసులో ఒకరిని అరెస్ట్ చేసిన సంఘటన పట్టణ సమీపంలో చోటు చేసుకున్నది. డీఎస్పీ సుధాకర్ రెడ్డిఆదేశాల మేరకు పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా... అనకా పల్లి జిల్లాకు భూపాలపట్నం పోస్ట్ రోలుగుంట మండలం చెందిన మహేష్(23) సంవత్సరాలు అతని వద్ద గంజాయి ఉన్నట్లు సమాచారం రావడంతో పల మనేరు ఎస్సై సుబ్బారెడ్డి పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న ప్యాకెట్‌లో రెండు కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకుని అతన్ని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కుప్ప స్వామితో కలసి అతని ఉన్న స్థలం వద్దకు వెళ్లి పరిశీలిం చారు. అతని వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కాకా తోపు చెందిన వ్యక్తి గంజాయి కేసులో అరెస్టు కాబడి రిమాండ్‌లో ఉన్న షేక్ సలీంకు మూడు సార్లు గంజాయి అమ్మినట్లు తెలిపాడు. అతన్ని అరెస్టుచేసి కోర్టులో హాజరప రచినట్లు పోలీసులు తెలిపారు.

చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతిలోని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభా గం విద్యార్థి విద్యార్థినులు తమ సొంత నిధులతో రేణిగుంటలోని అభయక్షేత్రం కు నిత్యవసర వస్తువులను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈసీఈ విభాగపతి ప్రొఫెసర్ డా మురళి మోహన్ బాబు మాట్లాడుతూ క్రిష్ణ తేజ విద్యా సంస్థల చైర్మన్ డా. చదలవాడ క్రిష్ణమూర్తి 77వ జన్మదినం సంద ర్భంగా స్థానిక రేణిగుంటలోని అభయ క్షేత్రతం అనాథశ్రమానికి శనివారం విద్యార్థులు, అధ్యాపకుల బృందంతో నిత్య వసరాల వస్తవులు విరాళంగా అందజేయడం జరిగిందని చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చైర్మన్ గారి పుట్టిన రోజు సందర్భంగా అనాథ చిన్నారుల మధ్య ఇక్కడ నిర్వహించుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. దిక్కు ముక్కు లేని అనాథ చిన్నారులను చేరదీసి ఆశ్రమం నడుపుతున్న నిర్వాహకులు డా. తస్లీము లతీఫ్‌ని ఆయన అభినందించారు. సేవాభావానికి మించింది మరొకటి లేదని దాతలు ముందుకు వచ్చి ఆశ్రమానికి చేయూతనందించి అనా థులను ఆదుకోవాలనికోరారు. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ డా. చదలవాడ క్రిష్ణ మూర్తి కి కృతజ్ఞతలు, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమానికి చేయూతనిచ్చి అనాథ పిల్లలను తమన్నారుగా ఆదుకుని కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలిపాట. ఇలాంటి కార్యక్ర మాన్ని నిర్వహించనడానికి కళాశాల ప్రిన్సిపల్, డైరక్టర్ డా.భాస్కర్ పటేల్ అందించిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమాల ఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1st ADDL JUNIOR CIVIL JUDGE;; CUM 1 st ADDL JUDICIAL MAGISTRATE OF 1 st CLASS;; PUNGANURU

I.A.No. 1 OF 2021.
O.S.No. 306 OF 2010

Between
Petitioner/Plaintiff; Akkisetty Sree Lakshmi
and
Respondents/defendants; K.Krishna Reddy and others
R6. Haneefabi w/o not known,
R7. P. Muntaz w/o Mahaboob Khan,
R8. P. Abeebu w/o Ameer,
R11. D. Balachinna Reddeppa s/o not known, All are residing at Kanduru Village and post, Somala Mandal, Chittoor Dist. A.P

పై పిటీషను లో 6,7,8,11 ప్రతివాదులు అయిన మిమ్ములను దావాలో ప్రతివాదులుగా చేర్చులకు వాది పై పిటీషను దాఖలు చేసియున్నది. మీకు పై పిటీషనులో నోటీసులు పత్రికలో ప్రకటన మూలముగా జారీ చేయుటకు కోర్టు వారి అనుమతి తీసుకొని ఈ ప్రకటన ఇవ్వడమైనది. పై పిటీషనుపై మీకు ఏదైనా అక్షేపణ ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ 09-05-2023వ తేది ఉ॥10.30 గం॥లకు హాజరై తెలుపుకొనవలెయును. పై చెప్పబడిన దినమునందు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమున దావాను వామర్శ చేసి పరోక్షముగా తీర్మానించబడును.
//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
యం.ఎస్. హరినాథరెడ్డి. బి.ఎ., బి.ఎల్.,
పిటీషనరు తరఫు న్యాయవాది, పుంగనూరు.

కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించాలి

---- టీటీడీలో పనిచేస్తున్న సులబ్ కార్మికుల అండగా సమస్య పరిష్కారం కోసం అన్ని పక్షాలతో పోరాట కమిటీ ఏర్పాటు ----

విశాలాంధ్ర- తిరుపతి : ఏఐటియుసి తిరుపతి నగర సమితి ఆధ్వర్యంలో సులబ్ కార్మికుల సమస్య పరిష్కారం అన్న అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం బైరాగి పెట్టడం గంధమనేని శివయ్య భవన్ లో జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానా యుడు. ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య. సిపిఐ,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి.నాగరాజు. పి మురళీలు జనసేన పార్టీ నాయకులు కిరణ్ రాయల్‌లు మాట్లాడుతూ టీటీడీలో పనిచేస్తున్న 3,500 మంది కాంటాక్ట్ కార్మికుల సమస్యను వెంటనే టిటిడి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున తిరుపతి మరియు పరిసర ప్రాంతాల లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీలో జరుగుతున్న అధర్మ పాలన. అవినీతి పలు అంశాలపై కరపత్రాల రూపంలో ఇంటింటి ప్రచా రం నిర్వహిస్తామని దేశం నలుమూలల నుండి వస్తున్న యాత్రికులకు వివరిస్తామని వారు అన్నారు. ఇప్పటికైనా టీటీడీ ఈవో ధర్మారెడ్డి గారు భేషజాలు పోకుండా సులబ్ కార్మికులను పిలిచి వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని శ్రీ లక్ష్మీ శ్రీనివాస మేన్ పవర్ కార్పొరేషన్ లో వీళ్ళందర్నీ సభ్యులుగా చేర్చాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం స్కీమ్స్ లో ఉచిత వైద్యం అందించాలని టిటిడి ఈవోని డిమాండ్ చేయడం జరి గింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కుమార్ రెడ్డి రాధాకృష్ణ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి. టిడిపిఅధికార ప్రతినిధి ఊట్ల సురేంద్రనా యుడు. సిపిఐ నగర కార్యదర్శి విశ్వ నాథం . దళిత సంఘంనా యకులు లోకనాథం. ధన శేఖర్. పులి శ్రీకాంత్ . చంద్ర బాబు . చిత్తూరు శివ శంకర్. అమర్నాథ్ వడ్డెర ఎన్జీవో సంఘ నాయ కులు సురేష్.లుమ ద్దతుగా పాల్గొని ప్రసంగిం చారు. ఇంకా ఈ కార్యక్రమ ంలో ఏఐటియూసి జిల్లా ఆఫీస్ బేరర్స్. చంద్రశేఖర్ రెడ్డి . సర్దార్ శివ. శ్రీరాములు. శివ. రాజా. మనీ. గోవిందస్వామి. ముద్దుకృష్ణప్రమీల. కాలయ్య. మంజులమ్మ. విద్యార్థి నాయకులు ఉదయ్ చల పతి యువజన సంఘం నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు. ఈ యొక్క రౌండ్ టేబుల్ సమావేశానికి పార్టీలు సిపిఐ పార్టీ . సిపిఎం పార్టీ . తెలుగు దేశం . జనసేన. ఆర్ పి ఐ. కాంగ్రెస్ మద్దతుగా పాల్గొ న్నాయి అలాగే ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు ఏఐటియూసి. సిఐటియు. వీధివిక్రయిదారుల కార్మిక ఫెడరే షన్ భవన నిర్మాణ కార్మిక సంఘం . ఆటో మినీ ట్రాన్స్పోర్ట్. హమాలి ఉద్యోగ ఉపా ధ్యా య సంఘాల నాయకులు. దళిత సంఘాల నాయకులు మహిళ యువజన విద్యార్థి సంఘాలు మద్దతుగా పాల్గొన్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో సులభ కార్మికుల సమస్య పరిష్కారం కోసం అన్ని పార్టీలు సంఘాలతో కలిపి పోరాట కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది .

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- పట్టణ ప్రజలకు గాధంశెట్టి పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : మే ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు గూడూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థానం కుంబాభిషేక మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని భక్తులందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని దేవస్థాన కమిటీ చైర్మన్ గాదంశెట్టి గిరిబాబు కోరారు. గూడూరు పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ అధ్యక్షులు గాదంశెట్టి గిరిబాబు మాట్లాడారు. గూడూరు పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర దేవస్థానం నిర్మించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శత వార్షికోత్సవ మహాకుంభాభిషేక ఉత్సవాలు మే ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 5వ తేదీ ఉదయం జిల్లాలో ఎక్కడ జరగని విధంగా 102 హెూమ గుండాలతో హెూమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. వాసవి అభ్యుదయ మండలి ప్రెసిడెంట్ పాదర్తి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరి సహకారంతో కుంభాభిషేక ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ఉన్న వాసవి మాతను దర్శించి భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. అనంతరం శతాబ్ది ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వాయుగండ్ల సుధాకర్, వాకటి రామ్మోహన్ రావు, నాగసూరి సునీల్, పాదర్తి నరేష్ బాబు, రమణయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర - గూడూరు : విద్యార్థులు వేసవి సెలవులలో క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవాలని విందూరు స్కూల్ హెచ్ఎం జయరామనాయుడు అన్నారు. శనివారం గూడూరు మండలం విందూరు హైస్కూల్ లో 2023 చివరి పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు చెరువులు, గుంతల వద్దకు వెళ్లకూడదని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులను స్పోకెన్ ఇంగ్లీష్, క్రీడలలో పాల్గొనేందుకు ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఎగ్జామ్స్-2023లో ప్రతిభ చాటిన ఎనిమిదో తరగతి విద్యార్థిని చిట్టెటి వెంకట జ్యోత్స్నకు మెమోంటోను అందించారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 120 మంది తల్లిదండ్రులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పఠాన్ నూర్జహాన్, పాఠశాల సిబ్బంది సురేష్, జోసెఫ్, రఘురామ్, బాలమురళి, కృష్ణారావు, దయాకర్, అనిల్, పుల్లమరాజు, చంద్రశేఖర్, పీడీ కరీముల్లా, సీఆర్పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ గూడూరు ఆధ్వర్యంలో శనివారం గూడూరు రెండవ పట్టణం లోని గాంధీనగర్ అంగన్వాడీ -1 స్కూల్‌లో ఫ్యాను, పలకలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్కే మెహబూబీ, సూపర్వైజర్ ఎల్. స్వరూపారాణి, అంగన్వాడీ కార్యకర్త జీ. సుబ్బమ్మ, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, రాము, కుమార్ నాయుడు, నాగరాజు, కృష్ణా రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ ధనుంజయ రెడ్డి మిత్రులు కాళితి రెడ్డి మధుసూధన రెడ్డి కుమార్తె కాళితి రెడ్డి ఇషిక జన్మదినం సంద ర్భంగా నిరుపేదలు, వృద్ధులు, దివ్యాం గులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు నలభై మందికి దుస్తులు పంపిణీ చేశారు. రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో తరచూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహి స్తుండటంతో మిత్రులు, పరిచయస్థులు కూడా పేదలకు తమకు తోచినంత సాయం అందిచేందుకు సహృదయంతో ముందుకు వస్తున్నారని, ఇది చాలా సంతోషించాల్సిన విషయమన్నారు. రోటరీ వెస్ట్ క్లబ్‌కు సహకరిస్తున్న ప్రతి ఒక్క దాతకు పేరుపేరున క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ వెస్ట్ సెక్రటరీ విజయ భాస్కర్ రెడ్డి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తరగతిగది బోధనతో పాటు పుస్తకం

విశాలాంధ్ర- తిరుపతి : పఠనం ద్వారా విద్యార్థులు మరింత విజ్ఞానం పెంపొందించుకుని రాణించ గలరని తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సాకం నాగరాజ అన్నారు. పెద్దకాపు వీధిలోని తిరుపతి నగరపాలక సంస్థప్రాథమికోన్నత పాఠశాలలోశనివారం ఉదయం తెలుగు ప్రాథ మిక పరిజ్ఞానంకుసంబంధించి పలు అంశాలతో కూర్చిన' తెలుగు బాల ' బ్రోచర్ ను బాలబాలికలకు పంపిణీ చేసి మాట్లాడుతూ బాల్యంలోనే మంచి అలవాట్లు అలవరచుకొని ఉత్తమఅపౌరులుగ ఎదగాలని కోరారుసమితి కార్యవర్గ సభ్యులు వాకా ప్రసాద్ మాట్లాడుతూబడి పిల్లలకు మాతృభాష పట్లమమకారం కలిగించడం కోసంస్ఫూర్తివంతమైన' తెలుగు బాల' బ్రోచర్ నుతి. తి. దేవస్థానం,నగర పాలక పాఠశాలల్లో 5వేల మందికి అందజేశామని చెప్పారు. టౌన్ బ్యాంక్ ఎం.డి.గా పదవీ విరమణ చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి ఎం. చంద్రారెడ్డి మాట్లాడుతూ తన ఉన్నతికి కారణమైన గురువులను గుర్తుచేసుకున్నారు. ప్రముఖ రంగస్థల కళాకారుడుబొందు రామచంద్రా రెడ్డి పద్యాలు పాడిపిల్లలను అలరింపజేశారు. పాఠశాలప్రధానోపాధ్యాయుడుబాలాజీప్రసాద్,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పాకాల : మండలంలోని కే వడ్డేపల్లి రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కష్టం హైరింగ్ సెంటర్ లోని పనిముట్లను , రికార్డులను పరిశీలించారు. రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులు సాగుచేసిన పంటల వివరాల గురించి విచారించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ధనుంజయ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి పుష్పావతి , ఏఈఓ రమేష్ నాయక్ , వి ఏ ఏ కౌషిక్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణ సిబ్బంది సకాలంలో హాజరు కావాలి

విశాలాంధ్ర - పాకాల : ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచే స్తున్న సిబ్బంది సకాలంలో విధులకు హాజరవ్వాలని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి తెలిపారు. శనివారం పాకాల పట్టణంలోని మద్యం దుకాణాలను రామకృష్ణ శాస్త్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మద్యం దుకాణాలలో అవకతవకలు నివారించడానికి మద్యం డిపో సూపరిండెంట్ దయాసాగర్, ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుకాణాల్లో స్టాకు , రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ సకాలంలో విధులకు హాజం వ్వాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వెరిఫికేషన్ ఆఫీసర్ నాగరాజు పాల్గొన్నారు.

నెలబల్లి-రెట్టపల్లిలో ఉపాధ్యాయులకు ఘనసన్మానం

విశాలాంధ్ర -చిల్లకూరు: మండల పరిదిలోని నెలబల్లి-రెట్టపల్లి గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం తిమ్మనగారిపాళెం, బూదనం మరియు చిల్లకూరు పాఠశాలల నుండి డిప్యూటేషన్ పై వచ్చి విధ్యార్థులతో స్వల్ప కాలంలో మమేకమై విధినిర్వహణకే అంకితం అయిన ఉపాధ్యాయులు గ్రంధం మాధవయ్య , బాట్ల నాగ భార్గవి మరియు తేజోవతిలను విధ్యార్థులు , సహ చర ఉపాధ్యాయులు కలసి ప్రదానోపద్యా యులు ఎ.రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారు విద్యార్థులకు, పాఠశాల కు అందించిన సేవలను గుర్తు చేశారు. వారు ఎక్కడ ఉన్నా ఆయా పాఠశాలలు మరియు విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది అని విద్యార్థుల ఉత్సాహ, హర్షాతిరేకాల నడుమ ప్రకటించారు.

మెగా పీపుల్స్ సర్వేలో ముఖ్యమంత్రి జగనన్నకే ప్రజామద్దతు

జగనన్నే మా భవిష్యత్తు ముగింపు సమావేశంలోఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేదు: జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేలో 1.45 కోట్ల కుటుంబాలకువైసీపీ చేరువయిందని,ప్రభుత్వ పాలనపై 80 శాతం ప్రజల సంతృప్తి వ్యక్తం చేస్తూ జగనన్నకే పూర్తి మద్దతు ప్రకటించారని సత్యవేదు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శనివారం సత్యవేదులోని బేరిశెట్టి కళ్యాణ మండపంలో వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ననే మాభవిష్యత్తు ముగింపు సమావేశం నియోజకవర్గ నాయకులతో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, 0వైసిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్, చిన్న తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని భారీ మెగా పీపుల్స్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు నిలిచిందన్నారు. సర్వేలో విశేషంగా పాల్గొన్న ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎదల వివాహాది శుభకార్యాల కోసం టిటిడి ఆధ్వర్యంలో సత్యవేదులో రెండు కోట్ల రూపాయల నిధులతో కళ్యాణ మండపం నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించినట్లు తెలిపారు. దీనికి అదనంగా మరో కోటి రూపాయలు నిధులకోసం అడిగిన అభ్యర్థనకు టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు. ఇవన్నీ అభివృద్ధి కాదా మీ కంటికి కనబడడం లేదా అని సూటిగా టిడిపి నాయకులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎంపీ రవి,ఎంపిటిసిలు బాలయ్య,సరవన,సర్పంచులు మధు రాజు,శేఖర్,గోవింద్ స్వామి,రూబిన్ వైఎస్ ఆర్సిపి నేతలు గురుప్రసాద్,పునీత్ కుమార్,రాబిన్,మాజీ సర్పంచ్ గోవింద స్వామి,రమణ, చిన్నబ్బ,శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీబాబుయాదవ్, శ్రీధర్ రెడ్డి, సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పైడి అంకయ్యకు దుబాయ్ ఆహ్వానం

- 21న ప్రత్యేక ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :దుబాయ్ లోని ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ వారు మే నెల 21వ తేదిన నిర్వహిస్తున్న కల్చరల్ సమ్మిట్, ఇంటర్నేషనల్ అవార్డ్స్ కార్యక్రమానికి ఆహ్వానం అందిందిదని వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య తెలిపారు. గత పది సంవత్సరాలుగా వే ఫౌండేషన్ ద్వారా భరతనాట్యం, కూచిపూడి, జానపదం, సంగీతం వంటి కళలను ప్రోత్సహిస్తూ, ఎంతో మంది కళాకారులను రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక కార్యక్రమాలలో ప్రదర్శనలు ఇప్పిస్తున్నారు. మే నెల 21 వ తేదీనదుబాయ్‌లోవారిబృందంతోప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. పలువురు ప్రముఖులు డాక్టర్ పైడి అంకయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

పేరెంట్స్ కమిటీ సభ్యులకు సామాజిక తనిఖీపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పేరెంట్స్ కమిటీ సభ్యులకు సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా విద్యా శాఖ అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అందులో భాగంగా సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) అనే అంశం మీద పేరెంట్స్ కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఇచ్చారు. 2022- 23 విద్యా సంవత్స రంలో విద్యార్థులకు ప్రగతి నివేదికలు (ప్రోగ్రెస్ కార్డ్స్) ఇవ్వడానికి ప్రత్యేకంగా తల్లిదండ్రులను సమావేశం నిర్వహించి, దీనిలో వారి పిల్లల ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు ఇవ్వడం జరిగింది. అదేవి ధంగా పాఠశాలలో జరుగుతున్నటువంటి వివిధ రకాలైన సంక్షేమ కార్యక్రమాలు జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం, జగనన్న అమ్మఒడి పథకం, పాఠశాల సామాజిక తనిఖీ మొదలైన అంశాల పైన తల్లిదం డ్రులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల సామా జిక తనిఖీ తర్వాత, మనబడి, నాడు నేడు ఉదయం తల్లిదండ్రులకు తెలియజేసి తదుపరి వారి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ముని కృష్ణయ్య, కుప్పయ్య, మోహన్ బాబు, భాస్కర్, పగడాల సుబ్రహ్మణ్యం, కుమార్ జాన్ అబ్రహం, సుజాత, ఫ్లోరెన్స్, చంద్రకుమారి, భబిత బేగం, తేజ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రదీప్ కుమార్, పాఠశాల తల్లిదండ్రులకమిటీచైర్మన్సారిక,చైర్మన్విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలం మేనకూరు ప్రత్యేక ఆర్థిక మండలిలో శుక్రవారం మధ్యాహ్నం జార?ండ్ రాష్ట్రానికి చెందిన దిలీప్ పాషాన్ (35) అనే యువకుడు నిర్మాణంలో ఉన్న ఒక భవంతిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సంఘటన స్థలం చేరిన పోలీసు లకు మృతుడి రెండు చేతులు ఒక వస్త్రంతో కట్టి ఉండడంతో, సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలి ంచారు. నాయుడుపేట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఆధ్వర్యంలో, మృతదేహాన్ని కిందకు దింపి పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు.కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తామని సీఐ తెలియ జేశారు .దిలీప్ పాషాన్ మృతికి గల కారణాలను వెలికితీయవలసిందిగా స్థాని కులు కోరుతున్నారు. దిలీప్ మృతిపై పలు అనుమానాలకు రేకెత్తిస్తున్నాయి.

మా నమ్మకం నువ్వే జగన్..!

- మళ్లే జగనే సీఎం - జగనన్న సచివాలయల కన్వీనర్ మునీశ్వర్‌రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో జగనన్న సైనికులు లక్షలాది ఇళ్లను సందర్శించారని తిరుపతి రూరల్ మండల జగనన్న సచివాలయల కన్వీనర్ కొత్తపాటి మునీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 1,04,443 ఇళ్లను సందర్శించి నాలుగేళ్ల పాలనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విప్, తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరించామన్నారు. మార్చి 7న ప్రారంభించిన ఈకార్యక్రమంలో వందలాది మంది గృహరథసా రథులు, సచివాలయాల కన్వీనర్‌లు పాల్గొన్నారని చెప్పారు. ప్రతి కుటుంబంలోనూ జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వ సేవలను ఇంటికే చేర్చిన ప్రభుత్వానికి అండగా ఉంటామని చెప్పడం జగనన్న పాలనాదక్షతకు నిదర్శనమన్నారు. అందుకే నియోజకవర్గంలో 77,656 కుటుంబాలు జగనన్నకు అండగా ఉంటామని మిస్డ్‌కాల్ చేసి మరీ సంపోర్ట్ చేశారని తెలిపారు. నాలుగేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి, సంక్షేమ పథకాలను అందించామని భావిస్తేనే ఆదరించండి... అంటూ ఏడాది ముందుగానే ధైర్యంగా ప్రతి గడపకు వెళ్లిన ధమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి కొనియాడారు. అందుకే చంద్రగిరి నియోజకవర్గంలో సందర్శించిన ఇళ్లలో 74 శాతం మంది మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్, ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలవాలని కోరుకుంటు న్నారని చెప్పారు. ఈసమావేశంలో తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, ఎంపీటీసీ మూలం చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -వెంకటగిరి: మేడే జయప్రదం చేయండి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మిక దినోత్సవం జరుపుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ కార్మికులందరూ ఏకంకండి కార్మిక దినోత్సవాన్ని పండగలాగా చేసుకోవాలి కార్మిక చట్టాలు కోసం అనేకమంది ప్రాణ త్యాగం చేశారు కాబట్టి మేడే దినాన్ని ప్రతి యొక్క కార్మికులు ఘనంగా జరుపుకోవాలని ఆయన మాట్లాడారు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ శీలుల ప్రాణ త్యాగమే ఈరోజు ప్రపంచ కార్మిక దినోత్సవం గా మేడే మార్చబడింది అదేవిధంగా ప్రతి కార్మికుడు పోరాట బాటలో నడిచి మన హక్కులను మనం సాధించుకోవాలి అదేవిధంగా ఈరోజు 8 గంటల పని దినాలు చట్టం వచ్చిందంటే అనేకమంది కార్మిక నాయకుల త్యాగమే ఈరోజు మనం మేడే జరుపుకుంటున్నాం అంటూ ఈ కార్యక్రమంలో కార్మికులు ఉద్యోగులు అందరూ కలిసి జయప్రదం చేయాలని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు కచేపల్లి అంకయ్య అధ్యక్షతన కార్యక్రమం జరపబడింది, వరుణ్ కుమార్, మునేంద్ర, సుబ్బారావు, మునుస్వామి, ముని రాజా, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలుర హైస్కూల్లో ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశపరక్షలు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసింది.ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను నవోదయ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు గదుల్లో నవోదయ ప్రవేశ పరీక్షలు జరిగింది. ఈ పరీక్షలకు 95 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 84 మంది హాజరైనట్టు మండల విద్యాశాఖ అధికారి రవి పేర్కొన్నారు.నవోదయ పరీక్షలకు చీఫ్ గా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు వ్యవహరించగా పరీక్షలను ఎంఈఓ రవి, తహసిల్దార్ శ్రీదేవి పర్యవేక్షణ చేయడం జరిగింది. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు పరీక్షలు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలను రాశారు.

చంద్రబాబు ఇదేం కర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - వెంకటగిరి: మే నెల 2వ తేదీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వెంకటగిరి పర్యటనకు రానున్న సందర్భం గా ముందస్తు సన్నాహ సమావేశం అయిన వెంకటగిరి మండల పార్టీ కుటుంబ సభ్యులువెంకటగిరి పార్టీ కార్యాలయం నందు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి అధ్యక్షుతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జి కురుగొండ్ల రామకృష్ణ రాష్ట్ర పార్టీ కార్యదర్శి గంగోదు నాగేశ్వరరావు మండల పరిశీలకులు శ్రీకాళహస్తి మాజీ చైర్మన్ చెంచయ్యఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సూరి, పార్లమెంట్ కార్య దర్శి వెంకటాచలం, మాజీ గు గుర్నాదం,మండల యువత శివనారాయ, యూనిట్ ఇంచార్జిలు విశాలాంధ్ర వెంకటగిరి నక్కల వెంకటేశ్వర్లు, చాట రాజా, ముద్దా మురళి, బూత్ కన్వీనర్లు, మండల కమిటీ, అనుబంధ కమిటీ, పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, సర్పంచులు మాజీ సర్పంచులు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు ఆరు మాసాలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణం

విశాలాంధ్ర -తిరుపతి : టిటిడి,కార్మికులు మధ్య వున్న సులభ్ కంపెని యాజమాన్యం కార్మికులకు ఆరు మాసాలుగా జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని బిజెపి నాయకుడు వాకాటి నారాయణరెడ్డి అన్నారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా సమ్మెకు వెళ్ళడం మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. శనివారం తిరుమల శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు.కార్మికులకు ఆరు నెలలుగా కాంట్రాక్ట్ సంస్థ జీతాలు ఇవ్వకపోవడం సబబు కాదని,కార్మికులు కూడా జీతాలు అంశాని టిటిడితో చర్చించి నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదని నారాయణరెడ్డి అన్నారు. 1600 మంది కార్మికులు ఒక్కసారిగా సమ్మెలోకి వెళ్ళినప్పటికీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్న ఈవో ధర్మారెడ్డిని అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీ ధనమల్లిలో గడప గడప మన ప్రభుత్వం

విశాలాంధ్ర - దొరవారిసత్రం: మండల పరిధిలో గల శ్రీ ధనమల్లి గ్రామంలో శనివారం మండుటెండను సైతం లెక్కచేయకుండా సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం అమలు చేసిన అభివృద్ధి పథకాలను కరపత్రాల ద్వారా ప్రతి గడపకు వెళ్లి వారిని పలకరించి అభివృద్ధి పథకాల గురించి తెలియజేస్తూ కరపత్రాలు అందిస్తూ వారికి నవరత్నాలు పథకాలు అందాయా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పేదల అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న జగనన్నను మరొక్కసారి సీఎం చేయాలని దానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం దువ్వూరు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను, సూళ్లూరుపేట శాసనసభ్యులుగా కిలివేటి సంజీవయ్యను ఆదరించి గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, నాయకులు బాబు రెడ్డి, తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి, ఎంపీడీవో సింగయ్య, మండల పలు శాఖ అధికారులు సీఐ సోమయ్య, ఎస్సై తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ బిందుప్రాసనకు అనూహ్య స్పందన: లోకేష్ దాసాజీ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- వరదయ్యపాలెం మండలంలోని బత్తలవలం గ్రామం లో ఉన్న ఏకం ఆలయ ప్రాంగణంలో సుమారు 400మంది పిల్లలకు స్వర్ణబిందు ప్రాసన పంపిణీ చేసినట్లు ఏకం నిర్వాహకులు, లోక ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజీ అన్నారు మండలంలోని బత్తలవల్లం గ్రామం వద్ద ఉన్న ఏకం ఆలయ ప్రాంగణంలో శనివారం ఉచితంగా స్వర్ణ బిందుప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ దాసాజీ మాట్లాడుతూ పిల్లల్లో రోగనిరోధకశక్తిని పెంచడానికి, జ్ఞాపకశక్తి శారీరక మానసిక వికాసానికి లోకా ఫౌండేషన్ నిర్వాహకులు సామాజిక సేవాదృక్పథంతో అందిస్తున్న స్వర్ణబిందుప్రాసన ద్వార చుట్టుపక్కల పిల్లలకు అందిస్తున్నామన్నారు ఉచిత పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వ్యక్తమైంది. మండల పరిసర ప్రాంతాల నుంచి విశేషంగా పిల్లాపాపలతో తరలి వచ్చారు. పిల్లలందరికీ స్వర్ణ బిందుప్రాసన మందును అందజేశామన్నారు ప్రాచీనమైన భారతీయ కశ్యప ఆయుర్వేద శాస్త్రం ప్రకారం తయారు చేసిన ఈ మందును పిల్లల ఉజ్వల భవితను దృష్టిలో పెట్టుకొని అందించాలనదే తమ ఆశయం అన్నారు అందరు పిల్లలతో వచ్చి ఈ స్వర్ణ బిందు తీసుకోవాల్సిందిగా కోరారు.లోక ఫౌండేషన్ జనరల్ మేనేజర్ సునీల్ జి,తదితర ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.